Series : RQ3SP

SET~4

ప్రశ్న-పత్ర కోడ్
Q.P. Code **50**

రోల్ నం.
Roll No. | | | | | | | | |

అభ్యర్థులు ప్రశ్న పత్రం కోడ్‌ను సమాధాన పత్రం యొక్క శీర్షిక పుటలో రాయాలి.
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు – తెలంగాణ

# TELUGU - TELANGANA

సమయం : *3* గంటలు
*Time allowed : 3 hours*

మొత్తం మార్కులు : *80*
*Maximum Marks : 80*

నోట్ :

(I) ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.

(II) విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.

(III) **14** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.

(IV) **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలో యథాస్థానంలోని వరుస సంఖ్యను రాయండి.**

(V) ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని కు ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

**NOTE :**

(I) Please check that this question paper contains **15** printed pages.

(II) Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.

(III) Please check that this question paper contains **14** questions.

(IV) **Please write down the serial number of the question in the answer-book at the given place before attempting it.**

(V) 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

## General Instructions :

(i) This question paper is divided into __5__ Sections.

(ii) It has total __14__ questions.

(iii) Section – A has __3__ questions from __1__ to __3__.

(iv) Section – B has __2__ questions from __4__ to __5__.

(v) Section – C has __6__ questions from __6__ to __11__.

(vi) Section – D has __1__ question from __12__ to __12__.

(vii) Section – E has __2__ questions from __13__ to __14__.

(viii) Attempt questions as per specific instructions.

(ix) Write Question No. in answer book before attempting it.

సాధారణ సూచనలు :

(i) ఈ ప్రశ్నపత్రంలో __5__ విభాగాలున్నాయి.

(ii) ఈ ప్రశ్నపత్రంలో మొత్తం __14__ ప్రశ్నలున్నాయి.

(iii) విభాగం – A లో __1__ నుండి __3__ వరకు మొత్తం __3__ ప్రశ్నలున్నాయి.

(iv) విభాగం – B లో __4__ నుండి __5__ వరకు మొత్తం __2__ ప్రశ్నలున్నాయి.

(v) విభాగం – C లో __6__ నుండి __11__ వరకు మొత్తం __6__ ప్రశ్నలున్నాయి.

(vi) విభాగం – D లో __12__ నుండి __12__ వరకు మొత్తం __1__ ప్రశ్న వుంది.

(vii) విభాగం – E లో __13__ నుండి __14__ వరకు మొత్తం __2__ ప్రశ్నలున్నాయి.

(viii) ప్రశ్నలను నిర్దేశిత సూచలను అనుసరించి రాయండి.

(ix) జవాబు పత్రంలో జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

## SECTION – 'A'

## విభాగం – 'ఎ'

1. క్రింది అపరిచిత గద్యాంశాన్ని చదివి, దాని దిగువనిచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **5 × 1 = 5**

ఒక నాడు బలరామకృష్ణులూ గోపబాలురు అందరు కలిసి వనభోజనాలు చేయాలని సరదాపడ్డారు. పొద్దుటే లేచి, గబగబా తమ ఇంటి లేగదూడలను బయటికి తోలుకొని వచ్చారు. అందమైన కొమ్ముబూరలను పూరించి ఊదగానే మిగిలిన గోపకుమారులందరూ మేల్కొన్నారు. చల్ది అన్నపు కావడులను భుజాలకు తగిలించుకొన్నారు. తల్లులు సిద్ధంచేసి ఉంచిన రకరకాల పిండివంటలను మూటలు కట్టుకొన్నారు. కాళ్ళకు చెప్పులు వేసుకొన్నారు. చేతి కర్రలు పట్టుకున్నారు. లెక్కపెట్టడానికి కూడా కష్టమనిపించే తమతమ లేగలమందలను "హెహుంయ్" అని కేకలతో తోలుకొంటూ బయలుదేరారు. పరుగులతో ఆయాసపడుతూ అడవిలోకి ప్రవేశించారు. బంగారు, మణి భూషణాలు ధరించి ఉన్న పూలను, చిగుళ్ళను, చిన్న చిన్న పండ్లను అలంకారాలుగా ధరించారు. కొమ్ముబూరలు పూరిస్తూ, పిల్లనగ్రోవులు ఊదుతూ, తుమ్మెదలతోబాటు ఝుమ్మని పాడుతూ, నెమళ్ళతో సమానంగా నాట్యంచేస్తూ, కోకిలలను, మిగిలిన పక్షులను అనుకరించి కూతలు కూస్తూ, చిలకలతోపాటు అరుస్తూ కేరింతలు కొట్టారు. పైన పక్షులు ఉంటే వాటి నీడలతోబాటు తామూ పరుగులెత్తారు. జలజలపారే సెలయేళ్ళను చెంగున దాటారు. హంసలపక్కనే వాటిని అనుకరిస్తూ నడిచారు. కొంగలతో పాటు ఒంటికాలిమీద నిలబడ్డారు. బెగ్గురు పక్షులను తరిమితరిమి గొట్టారు. నదీ జలాలలో స్నానాలు చేశారు. తీగల ఉయ్యాలలు ఊగారు. గోతులలో దాక్కొన్నారు. దూరాలకు పరుగు పందాలు వేసుకొన్నారు. కోతులవలె చెట్టు ఎక్కారు. పండ్లు తిని, ఆ రుచులకు పరవశించిపోయారు. కుప్పించి దూరి, తమ నీడలను చూసి నవ్వుకొన్నారు. ఒకరితో ఒకరు పోట్లాడుకున్నారు. కేరింతలు కొడుతూ, పరుగెడుతూ, పడుకొంటూ, అలసిపోతూ ఇలా ఎన్నో రకాలుగా ఆటలు ఆడుకొన్నారు.

ప్రశ్నలు :

(I) బలరామకృష్ణులు వారి మిత్రులు కలసి ఏంచేసి సరదాపడాలనుకున్నారు ?

(A) పిల్లన. గ్రోవులు ఊదుతూ (B) వనభోజనాలు

(C) హెహుయ్ అని కేకలతో (D) నదీ జలాలలో స్నానాలు చేసి

(II) వేటిని భుజాలకు తగిలించుకున్నారు ?

(A) చల్ది అన్నపు కావడులను (B) పిండి వంటల మూటలను

(C) అందమైన కొమ్ము బూరలను (D) చేతి కర్రలను

(III) ఎవరు చేసిన వంటలు మూటలు కట్టుకున్నారు ?

(A) బలరామకృష్ణులు చేసినవి (B) గోపకుమారులు చేసినవి

(C) గోప బాలురు చేసినవి (D) తల్లులు చేసినవి

(IV) అలంకారాలుగా ధరించినవి ఏవి ?

(A) అందమైన కొమ్ము బూరలు (B) లేగల మందలు

(C) చిన్నచిన్న పండ్లు (D) కావడులు

(V) గోపాలకులు వేటిలా నాట్యం చేశారు ?

(A) తుమ్మెద (B) నెమళ్ళు

(C) హంసల (D) కొంగల

2. క్రింది పరిచిత పద్యాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను గుర్తించి రాయండి. **5 × 1 = 5**

కోకిలా ! ఓ కోకిలా !
నీ వెంతపాడినా
నీ పాటనూ, నీపాటునూ గుర్తించదు
ఈ విశ్వవిద్యాలయం !
నిన్ను గుర్తించడానికి నువ్వు
జాతీయ పక్షివి కాదు
ధవళ పారావతానివీ కాదు
ప్రజలచే మొక్కులందుకోవడానికి
పాలపిట్టవూ కాదు !
అందుకే ఈ పట్నంలో ఎందుకే ?
రా పోదాం మా పల్లెకు !
అక్కడ పచ్చని చెట్టే నీకు కట్టని వేదిక
పైరగాలే నీకు పెట్టని మైకు
కల్లా కపట మెరుగని పల్లెప్రజలే
నిన్ను గుర్తించే శ్రోతలు !
ప్రతి కొమ్మా నీ కళా కౌశలంతో
పులకించి పోవాలి !
ప్రతి చెట్టూ నీ కమ్మని రాగంతో
సంగీత నిలయమైపోవాలి !
ప్రతి గుండె ప్రతి గూడూ
నీ మధుర గీతాలలో నిండిపోవాలి !

ప్రశ్నలు :

(I) కోకిల పాటనూ, పాటునూ గుర్తించనిదేది ?

(A) పట్టణం (B) పల్లె

(C) లోకం (D) విశ్వవిద్యాలయం

(II) "ధవళ పారావతం" అంటే ఏమిటి ?

(A) గోధుమరంగు పావురం (B) నీలంరంగు పావురం

(C) తెలుపురంగు పావురం (D) నలుపురంగు పావురం

(III) ఈ కవితను రాసిన కవి ?

(A) తిక్కన సోమయాజి (B) మోతుకూరి పండరీనాథరావు

(C) గంగాపురం హనుమచ్ఛర్మ (D) కనపర్తి రామచంద్రాచార్యులు

(IV) పై వచన కవితను ఏ కవితా సంపుటి నుంచి స్వీకరించడం జరిగింది ?

(A) హృదయాంజలి (B) అక్షర శిల్పాలు

(C) నైమిశారణ్యం (D) వెలుతురుపూలు

(V) కౌశలం పదానికి అర్థం ?

(A) నిబద్ధత (B) నైపుణ్యం

(C) ప్రతిభ (D) ప్రాభవం

3. ఈ క్రింది పరిచిత గద్యం చదివి, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబులు రాయండి.

**5 × 1 = 5**

ప్రతి ఒక్కరిలో సృజనాత్మకత ఉంది, సందేహంలేదు. కాని దాన్ని వ్యక్తీకరింపచేయాలంటే ఏకాగ్ర ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ప్రతి హృదయం సృజనాత్మకమే. ప్రతి హృదయంలో కుతూహలముంటుంది. పిల్లలు ప్రశ్నలు అడుగుతున్నప్పుడు మనం వాటికి జవాబులు చెప్పితీరాలి. ఇది చిన్నప్పట్నించి చేయగలిగితే పిల్లలలో సృజనాత్మకత వికసిస్తుంది. సుందర హృదయాలు సృజనాత్మకతా నిలయాలు. సృజనాత్మకత మన మనసుల్లో భావాలను చిత్తరువులుగా, కథలుగా, కవితలుగా మారుస్తుంది. 1949 మొదలుగా శంకర్స్ అంతర్జాతీయ విద్యార్థుల పోటీ ప్రతి ఏడాదీ జరుగుతూ ఉంది. ఒకరోజు శంకర్స్ పిల్లల చిత్రకళ సంపుటుల్లో 55వ సంపుటిని చూస్తున్నాను. 68 దేశాలకు చెందిన పిల్లలు చిత్రించిన చిత్రలేఖనాల సమాహారమది. ఆ పిల్లలు తమ చిత్రలేఖనాల్లో, కవితల్లో, కథల్లో, వ్యాసాల్లో చూపించిన ప్రతిభ నన్ను అబ్బురపరచింది. ప్రపంచంలో పెద్ద వాళ్లు, వయోజనులు దేశాలగురించి, సరిహద్దులగురించి, కులాల గురించి, మతాల గురించి, పేదల గురించి, ధనికుల గురించి మాట్లాడుతుండగా పిల్లలు చేసిన కృషి మాత్రం సరిహద్దులకూ, అవధులకూ అతీతంగా కనిపించింది. పిల్లల హృదయం అత్యంత విశుద్ధంగా, అన్ని విభజనశీల మనస్తత్వాలకు అతీతంగా గోచరించింది. మానవాళి భవిష్యత్తుకు మనలో ఆశ ప్రోది చేయగలిగేది పిల్లల ప్రపంచం మాత్రమే. వాళ్ల చేతుల్లో ఈ భూగోళం భద్రంగా ఉండగలదనే నమ్మకం కలిగింది నాకు.

ప్రశ్నలు :

(I) పిల్లలు ప్రశ్నలు అడుగుతున్నప్పుడు మనం వాటికి ఏమి చేయాలి ?

(A) సందేహించాలి (B) కవితలుగా మార్చాలి

(C) జవాబులు చెప్పి తీరాలి (D) ఏకాగ్ర ప్రయత్నం చేయాలి

(II) మన మనసుల్లో భావాలను కథలుగా, కవితలుగా ఏది మార్చుతుంది ?

(A) హృదయం (B) ఏకాగ్రత

(C) సృజనాత్మకత (D) కుతూహలము

(III) 1949 మొదలుగా ఏ పోటీ జరుగుతూ ఉంది ?

(A) సరిహద్దుల గురించి (B) భూగోళం భద్రంగా ఉండగలదనే

(C) శంకర్స్ అంతర్జాతీయ విద్యార్థుల (D) మతాల గురించి

(IV) మానవళి భవిష్యత్తుకు మనలో ఆశ ప్రోది చేయగలిగేది ఏది ?

(A) ప్రతిభ (B) పిల్లల ప్రపంచం

(C) చిత్రకళ (D) కవితలు

(V) ప్రతి హృదయంలో ఏమి ఉంటుంది ?

(A) జవాబు (B) ప్రశ్నలు

(C) సృజనాత్మకత (D) కుతూహలము

## SECTION – 'B'

## విభాగం – 'బి'

4. క్రింది అలంకారాలకు సంబంధించిన ప్రశ్నలలో **ఐదు ప్రశ్నలకు** జవాబులు గుర్తించి రాయండి.

**5 × 1 = 5**

ప్రశ్నలు :

(I) "దుఃఖ సముద్రం భారతీయ హృద్వారం సొచ్చి యగ్నివలె జ్వాలలు వీచుచున్న దెంతయున్" ఇందులోని అలంకారం ఏది ?

(A) క్రమాలంకారం (B) శ్లేషాలంకారం

(C) ఉపమాలంకారం (D) అర్థాంతర న్యాసాలంకారం

(II) పై ఉదాహరణమలో ఉపమానాన్ని గుర్తించండి.

(A) దుఃఖి సముద్రం (B) వలె

(C) భారతీయ హృద్వారం (D) వీచుచున్న

(III) ఉపమావాచకం అనగా ఏమిటి ?

(A) ఏ వస్తువును పోలుస్తున్నామో అది

(B) ఏ వస్తువుతో పోలుస్తామో అది

(C) ఉపమేయానికి ఉపమానానికి సంబంధాన్ని చెప్పేది

(D) ఉపమేయానికి ఉపమానంకు రెండిటి పోలికలో సమానంగా ఉండేది

(IV) క్రమంగా సమాన సంఖ్యాకములగువాని యొక్క సమన్వయం .. .. అలంకారం.

(A) శ్లేషాలంకారం (B) ఉపమాలంకారం

(C) యథాసంఖ్యాలంకారం (D) అర్థాంతరన్యాసాలంకారం

(V) ఒక మాటకు అనేక అర్థాలు రావడం ?

(A) శ్లేషాలంకారం (B) అతిశయోక్తి అలంకారం

(C) క్రమాలంకారం (D) ఉపమాలంకారం

(VI) ఉపమేయాన్ని కప్పిపుచ్చి ఉపమానాన్ని మాత్రమే చెబితే అది ఏ అలంకారం ?

(A) శ్లేషాలంకారం (B) ఉపమాలంకారం

(C) క్రమాలంకారం (D) అతిశయోక్తి అలంకారం

(VII) సామాన్య వాక్యాన్ని విశేష వాక్యంతోనూ, విశేష వాక్యాన్ని సామాన్య వాక్యంతోను సమర్థించి చెబితే అది ఏ అలంకారం ?

(A) శ్లేషాలంకారం (B) అర్థాంతర న్యాసాలంకారం

(C) క్రమాలంకారం (D) అతిశయోక్తి అలంకారం

5. క్రింది ఛందస్సుకి సంబంధించిన ప్రశ్నలలో **ఐదు ప్రశ్నలకు** సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

**ప్రశ్నలు :**

(I) పద్య పాదంలోని మొదటి అక్షరాన్ని ఏమంటారు ?

(A) ప్రాసమైత్రి (B) ప్రాస

(C) వడి (D) ప్రాసయతి

(II) "ప్రచురతర రసవాదాన బ్రభవమందు". ఈ పద్యపాదంలో గల గురు, లఘువులను గుర్తించండి.

(A) UIIIIIIUUUIIIUI (B) IIIIIIIUUIIIIUI

(C) IUUUUUUIIIUUUIU (D) UUUUUUUIIUUUUIU

(III) మ - స - జ - స - త - త - గ ఏ వృత్తానికి చెందినది ?

(A) శార్దూలం (B) మత్తేభం

(C) ఉత్పలమాల (D) చంపకమాల

(IV) "తొలిజల్లు ల్గురియంగ పేరలల పొత్తుంగొంచు పోరాడి యొ" ఈ పద్య పాదంలో గల గణాలు ఏవి ?

(A) స - భ - ర - న - మ - య - వ (B) భ - ర - న - భ - భ - ర - వ

(C) న - జ - భ - జ - జ - జ - ర (D) మ - స - జ - స - త - త - గ

(V) 6 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు ఏ పద్యంలో కలవు ?

(A) ఆటవెలది (B) తేటగీతి

(C) సీసం (D) మత్తేభం

(VI) ఈ క్రింది వానిలో ఇంద్ర గణం కానిది ?

(A) IIII (B) IIIU

(C) UII (D) III

(VII) రెండవ పద్య పాదంలో ఐదు సూర్య గణాలు ఉన్న పద్యం పేరు ?

(A) తేటగీతి (B) చంపకమాల

(C) సీసం (D) ఆటవెలది

## SECTION – 'C'

## విభాగం – 'సి'

6. క్రింద ఇవ్వబడిన రెండు పద్యాలలో ఒక దానికి అన్వయ క్రమంలో ప్రతిపదార్థం రాయండి. **1 × 6 = 6**

(a) భరతకులంబు ధర్మమును బాడియు సత్యముఁ బొత్తుఁ బెంపునుం

గరుణయుఁ గల్గి యుండు ననఁగా నుతిఁ గన్నది; యందు సద్గుణో

త్తరులరు నీవు నీ యనుఁగుఁదమ్ముఁడు నీ; తనయుల్ యశోధురం

ధర శుభ శీలు; రీ సుచరిత క్రమ మిప్పుడుఁ దప్పనేటికిన్ !

**లేదా (OR)**

(b) గగన ధునీ నిపాతము జగత్ప్రభుఁడైన త్రిలోచనుండు స

ర్వగుఁడు సహింపఁజాలు ననవద్య తపోమహిమన్ బ్రసన్నుఁ జే

యఁగఁదగు, నాతనిం గరుణ నాతఁడు మేలని పల్కినన్ సురా

పగ తదుదగ్ర మస్తకముపైఁ బడుఁ దక్షణమంద భూవరా !

7. క్రింద ఇచ్చిన ప్రశ్నలలో ఒకదానికి వంద పదాలలో సరైన జవాబును రాయండి. **1 × 5 = 5**

(I) కోకిలకూ, సమాజానికి ఉన్న సంబంధాన్ని వివరించండి ?

(II) కోకిల స్వభావాన్ని వర్ణించండి ?

8. క్రింద ఇచ్చిన ప్రశ్నలలో మూడింటికి ఒకే వాక్యంలో సమాధానాలను రాయండి. **3 × 1 = 3**

(I) తిక్కన ఎవరి ఆస్థాన కవి ?

(II) సగరుల భస్మం ఏ లోకంలో ఉంది ?

(III) కోకిల ఎలాంటి ఉత్తేజాన్నిస్తుంది.

(IV) తిక్కన రచనలు తెలుపండి.

(V) భగీరథుడు ఏ క్షేత్రంలో తపస్సు చేశాడు ?

(VI) కోకిలకు వేదిక ఏది ?

9. క్రింద ఇచ్చిన ప్రశ్నలలో రెండింటికి పంద పదాలలో సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(I) కాకి మృగాన్ని రక్షించిన విధమును తెలియజేయండి ?

(II) తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాషాభివృద్ధి వెనకబడటానికి కారణాలు వివరించండి.

(III) కొయ్యరాజు లక్ష్మ ణరావు సాహిత్య సేవను తెలపండి.

(IV) ముసలి గద్ద, మార్జాల వృత్తాంతాన్ని రాయండి.

10. క్రింద ఇచ్చిన ప్రశ్నలలో మూడు ప్రశ్నలకు ఒకే వాక్యంలో సమాధానాలు రాయండి. **3 × 1 = 3**

(I) దయాళువులకు కరస్థమైనది ఏది ?

(II) రామానుజ రావు రాసిన ఖండకావ్య సంపుటి పేరేమిటి ?

(III) సుదర్శన మహారాజు ఏ పట్టణాన్ని పరిపాలించాడు ?

(IV) ఎ.పి.జె. అబ్దుల్ కలాం పూర్తి పేరు ఏమిటి ?

(V) మున్షీ ప్రేమ్ చంద్ కథలను మొదటిసారి తెలుగులోకి అనువదించింది ఎవరు ?

(VI) సృజనాత్మకత దేనికి దారితీస్తుంది ?

11. క్రింద ఇచ్చిన ప్రశ్నలలో ఒకదానికి నూట ఇరవై పదాలలో సమాధానం రాయండి. **1 × 6 = 6**

(I) ఇంగ్లాండులో ముద్దు రామకృష్ణయ్య విద్యాభ్యాసం ఎలా ప్రారంభమైంది ?

(II) ముద్దు రామకృష్ణయ్య గారి ప్రథమ విదేశియాత్ర సన్నాహాలు వివరించండి ?

## SECTION – 'D'

## విభాగం – 'డి'

## సాహిత్య చరిత్ర (History of Literature)

12. క్రింది ప్రశ్నలలో **రెండింటికి** 100 పదాలలో సమాధానాలు రాయండి. **2 × 5 = 10**

(I) ధూర్జటి చారిత్రక వ్యక్తిగతాంశాలు గురించి తెలపండి.

(II) అల్లసాని కవిత్వం గురించి రాయండి.

(III) గత చరిత్ర సారాన్ని శ్రీశ్రీ విశ్లేషించిన తీరు తెలపండి.

(IV) పేదల పట్ల దాశరథి భావన ఎలాంటిదో తెలపండి.

## SECTION – 'E'

## విభాగం – 'ఇ'

13. ఏదైనా ఒకదానికి సంభాషణ రాయండి. **1 × 6 = 6**

(a) ఈ పదాలను ఆధారం చేసుకుని – రఘు మరియు రాజు అనే స్నేహితులువారికి నచ్చిన ఆటల గురించి సంభాషించుకోవడం.

(ఆటలు – నాయకత్వ లక్షణాలు – ఆత్మ విశ్వాసం – ఆరోగ్య ప్రయోజనాలు)

**లేదా (OR)**

(b) ఈ పదాలను ఆధారం చేసుకుని – పర్యావరణ పరిరక్షణ కోసం గ్రామ ప్రజలతో అధికారులు మాట్లాడడం.

(పర్యావరణ పరిరక్షణ – ఆవశ్యకత – అధికారుల సంభాషణ – గ్రామ ప్రజలలో చైతన్యం)

14. ఆంగ్లంలో ఇవ్వబడిన ఈ కింది అంశాన్ని తెలుగులోకి అనువదించండి. **1 × 6 = 6**

One day a rich man decided to take his son on a trip to the country. The wealthy man wanted to show his son how the poor people live so he could be thankful for his wealth. They spent two days on a farm of a very poor family. On their way home the rich man asked his son, how was our trip with this poor family and what did you learn ? The son answered I saw that we have servants to serve us, but they serve others. We have one god and they have four. We have imported lanterns in our gardens and they have starts at night. We buy our food, but they grow theirs. We have a big pool in our garden but they a creek that has no end. We have large walls to protect us and they have friends to protect them finally the son added thanks dad for showing me how poor we are.